Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Tuesday, 16-11-1943 No 190

315843

నిర్బంధచర్యల్లో చూపిననేర్పు ఆహారసమస్యలో ఏమైనది?

కేంద్రశాసనసభలో అధికారేతర్ల విమర్శలు

న్యూఢిల్లీ, నవంబరు 15:—

నేటిదినం కేంద్రశాసనసభలో ఆహార సమస్యపై చర్చ జరిగెను. మొదటిదినము నందువలెనే నేడుకూడ గ్యాలరీ లన్నియు ప్రేక్షకులతో నిండియుండెను. పంజాబు మంత్రి సర్ చోటురాంగారు ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొని చర్చ నంతయు శ్రద్ధగ వినుచుండిరి.

మొదటిదినం చర్చలో మాట్లాడిన పాన్డులాలుగారు తన ఉపన్యాసంముగిస్తూ జాతీయ ప్రభుత్వం ఏర్పడినగాని ఈ క్లిష్టపరిస్థితులు అంతమొందవనిరి.

ఈక్షామం ప్రభుత్వ కల్పితం

కె.సి. నియోగిగారు మాటలాడుచు ఇట్లు చెప్పిరి:— ఈ క్షామమంతా ప్రభుత్వము వారు కల్పించినదని నాకు గట్టిగ తోచుచున్నది. బ్రిటిషువారు తయారు చేయు వస్తువులకుండు సౌష్టవము సమగ్రత వారిసృష్టియగు ఈ క్షామమునందుకూడ కనపడుచున్నది.

ఈ సమస్యవిషయమై బాధ్యత కొంత కేంద్రప్రభుత్వము కొంత రాష్ట్రప్రభుత్వములు భరింపవలసివచ్చుటచే చిక్కు ఏర్పడినట్లు ఒక సమాధానం చెప్పబడినది. నిర్బంధ విధానము అమలు జరుపవలసివచ్చినప్పుడు ఇట్టిచిక్కు లెక్కడ కనపడలేదు. కేంద్ర ప్రభుత్వమువారు స్వాధికారములనహించి దేశమంతటను ఒకవిధానమును అమలు జరుపగలిగిరి కాని క్షుధార్తుల ప్రాణసంరక్షణ విషయమునసే ఈ చిక్కులన్ని తటస్థించుచున్నవి.

జనాభా అధికమైనదను వాదం

భారతదేశం జనాభా" అధికమైనదనియు, అందుచే ఈ స్థితి ఏర్పడినదనియు వాదింపబడినది. కడచిన 300 సంవత్సరములలో యీ దేశం జనాభా నాలుగింతలు అధికమయిన బ్రిటనుజనాభా ఎనిమిదింతలు అధికమైనది. జనాభా ఎన్నోరెట్లు అధికమయినను భూమి ఉత్పత్తిని అధికమసుచ ట్లొనర్చి పైనాజపాను దేశములవారు ఈసమస్యను పరిష్కరించుకొనుచున్నారు. కాని ఈ దేశంలో ఆకృతి కాలంలో ఒక యెకరమునకు ఎంతపంట పండుచున్నదో నేడుకూడ అంతపంటే పండుచున్నది.

సర్ జోగీంద్రసింగుగారు

ప్రభుత్వ సభ్యుడు సర్ జోగీంద్రసింగు గారు మాట్లాడుచు తాను బెంగాలులో పర్యటన మొనర్చెననియు ఆచ్చట పరిస్థితులు క్రమముగ సౌమ్యరూపము దాల్చుచున్నవనియు చెప్పిరి. అధిక ఆహారోత్పత్తి ప్రచారం ఫలితంగ ఈ సంవత్సరం పరిపంట తృప్తికరముగ నుండునను నమ్మకము ప్రకటించిరి. స్వదేశాయశాఖ నిర్వహణ బాధ్యత పూర్తిగ కేంద్రప్రభుత్వమునకే యుండవలెననియు చలామణి అధికమైనను సరకుల ఉత్పత్తికూడ వృద్ధియైన చిక్కులేదనియు చెప్పిరి.

పంజాబు జమీందారులపై జమ్మదాసు ఆరోపణలు

జమ్మదాసు మెహతాగారు మాట్లాడుచు జమీందారులు ధనికులు దురాశ దుష్కృత్యముల ఫలితంగ ప్రజలు ఆకలిబాధచే దహించుకొని పోవుచున్నారనియు బెంగాలు ఆకలిబాధకు పంజాబుకారణ మనియు చెప్పిరి. ఇది అసత్యమగు ఆరోపణయని సర్ జోగీంద్రసింగు సర్దారు మంగళసింగుగార్లు కేకలు వైచిరి. సర్ జోగీంద్రసింగుగారి ప్రభావివల్ల రాజప్రతినిధి కార్యవర్గంలో సింగుగారికి

జయప్రకాశ్ గారి ప్రవాసస్థానము

తెలుప వీలులేదని హోంమెంబరు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 15:—

నేటిదినం కేంద్రశాసనసభలో శ్రీ కృష్ణమాచారిగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు జయప్రకాశనారాయణగారు ప్రస్తుతము ఎచ్చట నిర్బంధమునం దుంచబడిరో తెలుపుటకు వీలులేదనియు, ప్రాణాలు నిలుపుకోడాని కవసరమగు సామాన్యసౌకర్యాలు వీరి విషయంలో తొలగింపబడలేదనియు, యిది కేవలం రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన విషయమనియు హోంమెంబరుగారు చెప్పిరి. న్యాయస్థానంలో విచారణకు వీరిని తేవలయు నను ఉద్దేశం ప్రభుత్వమువారి కున్నదా అను ప్రశ్నకు ఆ విషయంలో ప్రభుత్వమువారి ఉద్దేశములను తా నిప్పుడు తెలపజాలనట్లు హోంమెంబరు చెప్పెను.

జ్యోషీగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు జయప్రకాశగారి ఆరోగ్యానికు వారంటు ఇచ్చినది బొంబాయిప్రభుత్వము వారని తెలుపబడెను.

జయప్రకాశ గారిపై చూపబడిన క్రౌర్యమును గురించి ఈ సభలో గావింపబడిన ఆరోపణలు సత్యమైన వాయని దేశము ఖుగారు ప్రశ్నింప, ఈ ఆరోపణలన్నియు కేవలము అసత్యములనియు, ఆరోపణలు గావింపబడెనేగాని వాటికి ఆధారము లేదనును తెలుపలేదనియు హోంమెంబరుగారు చెప్పిరి.

ఇతరులకు భిన్నాభిప్రాయము లున్నట్లు స్పష్టమైనదని మెహతాగారు చెప్పిరి. రాయలకమిషనను ఏర్పరచవలయునను సూచనను ఆక్షేపించుచు ఈ విషయమై విచారణ సలుప ఈసభలో ఎన్నుకోబడిన సభ్యులతో ఒకసంఘ మేర్పరచుట ఉచితమని చెప్పిరి.

గాంధి జిన్నాల సహకారం కోరవలెను

ఈ విషయంలో పంజాబువారిపై ఆరోపణలు గావించుట ధర్మము కాదని సర్దారు మంగళసింగుగారు చెప్పి రాయలకమిషన ఏర్పరచవలె నసూచనను ఖండించిరి. అధికారం భారతీయులపర మొనర్చుటచే ఈ అనర్థ మేర్పడినదని రాయలకమిషనవారు నిర్ణయ మొనరించెదరనియు, ఈ దుస్థితి కంతకు కారకులు ప్రభుత్వంవారే యనియు, గాంధి జిన్నాగార్లవంటి ప్రజానాయకుల సహకారము పొంది ప్రభుత్వమువా రీసమస్యను పరిష్కరించ ప్రయత్నించవలయుననియు సర్దారుగారు సూచించిరి.

ఈ సూచనను జమ్మదాసు మెహతాగారు ఆక్షేపించుచు ఈ దుస్థితికి ప్రభుత్వమువారెంత బాధ్యులో గాంధి జిన్నాలుకూడ అంత బాధ్యులనిరి.

భారతసభ్యులేమి చేయుచున్నారు?

చౌదరి మహమ్మదు ఇస్మేలు ఖానుగారు మాట్లాడుచు ఇండియాప్రభుత్వము నందలి భారతసభ్యులు తమ విధులను సక్రమంగ నిర్వర్తింపలేదని పలు, కొన్ని నెలల క్రిందట ఒక వ్యక్తి జీవితానికి అపాయం కలిగినప్పుడు ముప్పుగురు భారతసభ్యులు తమ వుద్యోగములను వదలుకొనిరనియు, నేటి దినం వేల కొలది భారతీయులు క్షుధార్తులై మరణించుచుండ వీరందరు నోరు మెదల్పక పూరకుండిరనియు చెప్పిరి.

సామి వెంకటాచలం సెట్టి గారు మాట్లాడుచు యీ విషయంలో ప్రభుత్వంవారి అసమర్థత బహిరంగమైనదనియు, కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వములు ఒకరిపై ఒకరు గావించుకొనుచున్న ఆరోపణలు విసుగు కలుగజేయుచున్నవనిరి.

అంతటితో నేటిదినం చర్చ ముగిసెను. రేపటిదినంకూడ యీ విషయముగూర్చియే సభలో చర్చ జరుగును.

త్వరలో సెంట్రల్ అసెంబ్లీకి ఎన్నికలు

గవర్నర్ల సమావేశంలో చర్చించవచ్చు

లాయలకమిషను నియామకాన్ని ప్రభుత్వం ఆమోదించదు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 15:—

త్వరలోనే సెంట్రల్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగవచ్చు ననీ లాబీ ముచ్చటలవల్ల తేలుతుంది. అధికారు లీవిషయాన్ని ఆలోచిస్తున్నారనీ, 19-వ తేదీన జరుగబోయే గవర్నర్ల సమావేశంలో చర్చించవచ్చు ననీ కూడా తెలుస్తోంది. ఇవన్నీ సక్రమంగా జరిగితే శీతాకాలంలోనే ఎన్నికలు జరగవచ్చు. లేదా బడ్జెటు సమావేశం అయిపోయిన తరవాతనైనా జరగవచ్చు.

క్షామానికి కారకులుగ లిన్లిత్గో, ఎమెరీ, హెన్రీబర్టులను బహిరంగ విచారణ జరుపవలెనని కాంగ్రెసు సభ్యులైన శంభుదయాళ్ మిశ్రాగారు తెచ్చిన సవరణను అధ్యక్షులు త్రోసివేశారు. ఆహారచర్చ సందర్భంలో వెనుక నాల్గుపార్టీలవారు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడు సేమనలిస్టులు జారిపోయారని అంటున్నారు. శాసనసభలోని పార్టీలు ఇంత కట్టుబాటు లేకుండా ఎప్పుడూ లేవు. వీరందరికీ ఏకీభావం కుదరకపోవటంవల్ల ప్రభుత్వస్థితి మరింత బలపడింది. ఇదేపద్ధతిని తే రాబోయే సవరణలన్నీ ఓడిపోక తప్పదు.

రాయల్ కమిషను ప్రభుత్వవైఖరి

ప్రభుత్వంవారు విచారణ సంఘ నియామకానికి అంగీకరిస్తారనీ, అయితే క్షామపరిస్థితి పూర్తిగా పోనేసేగాని విచారణ జరిపించరనీ మొదట అనుకున్నారు. కాని రాయల్ కమిషను నియామకానికి గూడా ప్రభుత్వం ఇచ్చగింపదని ఇప్పుడు వచ్చిన వార్తలవల్ల తేలింది.



ఆస్ట్రేలియా గవర్నరు జనరలుగ గ్లాస్టర్ ప్రభువునియామకము

లండను, నవంబరు 15:—

ఆస్ట్రేలియాకు ఈ పర్యాయం గ్లాస్టర్ ప్రభువును గవర్నర్ జనరలుగా నియమించినట్లు అధికారరీత్యా వెల్లడయినది.

రాజకుటుంబంతో వారికి గవర్నర్ జనరల్ పదవి లభ్యంకానడం ఇదే ప్రథమం.

శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులు

బొంబాయినుండి ప్రయాణం

బొంబాయి, నవంబరు 16:—

ఆంధ్రనాయకులు దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్యగారు బొంబాయినుండి నేటి సాయంత్రం కర్నూలుకు ప్రయాణమై వెళ్లారు. వీరు బొంబాయిలో గత రెండునెలలుగా రాయలసీమ క్షామనివారణ నిధి వసూలుచేస్తూ వుండినారు.

రాయలసీమలో ముఖ్యమైన క్షామ నివారణ కేంద్రాలను వీరు పరిశీలించ బోతారని తెలుస్తున్నది.

వైస్రాయవద్ద దివాన్ బహదూరు యస్. వి. కొయన్న, శ్రీ భైరవరసు హనుమంతరావు, చావలి నాగేశ్వరరావుగార్లు దేశభక్తునికి వీడ్కోలు సలిపిరి.

"నెహ్రూనువదలవలెను"

న్యూయార్కులో నెహ్రూ పుట్టినరోజు పండుగ

న్యూయార్కు, నవంబరు 16:—

పండిత జవహర్‌లాల్ నెహ్రూ 54 వ జన్మదినోత్సవాన్ని సోమవారం రాత్రి న్యూయార్కులో భారతీయులు అమెరికనులు కలసి జరిపారు. పండితనెహ్రూను, ఇతర భారతనాయకులను చెరనుంచి విముక్తుల చేయవలెననీ భారత ప్రతిష్టంభనను పరిష్కరించవలెననీ, జాతీయప్రభుత్వమును స్థాపించవలెనని తీర్మానించారు.

షియాలీ రైల్వే కేసు

అప్పీలువై మొదటిముద్దాయి విడుదల

పెన్నపురి, నవంబరు 16:—

షియాలీకేసు అప్పీలులో న్యా॥ కింగ్ న్యా॥ సహబుద్దీన్ గారలు మొదటిముద్దాయి రామరత్నాన్ని నిర్దోషిగ విడిచిపుచ్చుచు మిగిలినవారిపై శిక్షను ఖాయపరుస్తూ ఇవాళ తీర్పు చెప్పారు. గతసాలు జనవరి 14 వ తేదీన ముద్దాయిలు ఉప్పనూరు రైల్వేవంతెనను కూల్చ్రోయ కుట్రచేసిరని ఆరోపణ. దానిపై క్రిందికోర్టువారు మొదటి ముద్దాయికి ఏడేండ్లు మిగత నలుగురికి 3 మొదలు 5 ఏండ్లువరకూ శిక్ష వేశారు. మిగత ముద్దాయిలు చెప్పిన సాక్ష్యంతప్ప రామరత్నం నేరస్థుడనుటకు ఎట్టి ఆధారము లేదనుచూ న్యాయమూర్తులు వదలిపెట్టారు. శిక్ష హెచ్చించ వలసిందిగ ప్రభుత్వంతరపు వచ్చిన దరఖాస్తును న్యాయమూర్తులు కొట్టివేశారు.

లెబనాన్ విద్యార్థులపైకాల్పులు

ఫ్రెంచివర్యులపై బ్రిటిషు పత్రికల నిశితవ్యాఖ్యలు

జెరుసలెమ్, నవంబరు 15:—

బీరుట్ నగరంలో శుక్రవారం సాయంత్రం బ్రిటిషురాయబార కార్యాలయంవద్ద జరిగిన కాల్పులలో అమెరికన్ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఆరుగురు క్షతగాత్రులైరని అక్కడినుంచి వచ్చిన ప్రయాణీకుని కథనము. కాల్పుల అనంతరం గుంపులు కూడిన జనంమీద టియర్ గ్యాస్ ప్రయోగం జరిగినట. కాల్పులలో విద్యార్థులకు గాక ఇతరుల కనేకులకు మోకాలిక్రింద గాయములు తగిలినవని తెలిసినది.

బీరుట్‌నగరం రూపు మారిపోయింది. అక్కడి వర్తమానం బహిఃప్రపంచానికి, వెలువలి వర్తమానం అక్కడికి తెలియడానికే లేకుండా పోయింది. సెన్సార్ విధి నిషేధాలు అంత ఖచితంగా వున్నవి. పురవీధులలో ప్రధానస్థానములలో టారకులు నిల్చియున్నారు. నగరం పూర్తిగా మిలిటరీ అధికారుల అధీన మైపోయినది. అమెరికన్ విశ్వవిద్యాలయం మూతపడింది. దాని చుట్టూ రాబోయే అమెరికను మిలిటరీ పోలీసులు కాపలా కాస్తున్నారు. కాల్పులు జరిగినప్పటినుంచీ విశ్వవిద్యాలయ ఆవరణంలో నుంచి విద్యార్థులను బయటికి పోనివ్వడం లేదు.

కాల్పుకు ఉత్తరువులేదా?

అమెరికన్ విశ్వవిద్యాలయానికి చెందిన 300 మంది లెబనానువిద్యార్థులపై జరిగిన కాల్పును 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' ప్రత్యేక విలేఖరి ఇలా వర్ణించినాడు. "ఆ విద్యార్థులు వీధిలో ఊరేగుతూ వచ్చారు. జాతీయగీతం పాడుతున్నారు. సరిగాను ఆఫీసుకిటికీకి క్రిందకువచ్చి నిలిచినారు. వాళ్లు నిలచి ఒక నిమిషం కూడా కాలేదు; ఇంతలోనే 20 మంది ఫ్రెంచిసైనికులు తుపాకులు చేతబూని విద్యార్థులను సమీపించారు. పదిగజాల దూరంలోనుండి తుపాకులు ప్రేల్చారు. ప్రక్కనున్న ఒక తంతిస్తంభం చుట్టూరా విద్యార్థులు మూగి వుండిపోయినారు. ఫ్రెంచిసైనికులు మితిమీరి కర్తవ్యానంతరం సందేహం లేదు. కాల్పు ఒక నిమిషంసేపు జరిగింది. ఇతర విద్యార్థు లందరు ఆత్మరక్షణకై పారిపోగా ఇద్దరు మాత్రం ఒక రక్తపు మడుగులో బాగా గాయాలై పడివుండినారు. సైనికు లిక వెళ్లిపోదామని అనుకునేటప్పుడు ఒక నాటికుడు వారిని సమీపించి కాల్పులకు ఉత్తరువు లేవరిచ్చారని అడిగినాడు. మొత్తం తొమ్మిదిమందికి గాయాలు తగిలినవి. అందులో ఒకడికి ప్రాణాపాయం కలిగింది. అతడిని హెచ్చుకానేపు నాగరిలో వుంచినారు. ఈ ఉదంతం లెబనాన్‌వాసుల క్రోధాగ్నిని మరింత భగ్గుమనిపిస్తుంది. వచ్చేపోయే బ్రిటిషుశకటాలను చూచి లెబనాన్ పౌరులు జయజయధ్వనులు చేస్తున్నారు.

లెబనాన్ ప్రదర్శనాల సందర్భమై మరణించిన లేక గాయపడినవారి సంఖ్య 140 అనీ, జాబాపు తమ పన్నెండునుండి చనిపోయివుంటారనీ కైరోలో అధికారరీత్యా అంచనావేశారు.

సోమవారం ఉదయంనుంచి పాలస్తీనా లెబనాన్ సరిహద్దు నాకూరావద్ద మిలిటరీ శకటాలకు తప్ప మరికవేటికీ రహదారిలేదని అధికారులు తెలియచేశారు.

సహనపాషా అభయహస్తం

లెబనాన్ ప్రజలను శాంతంగా వుండమని కోరుతూ ఈజిప్టుప్రధాని సహన్‌పాషా వారికి ఈ విధంగా అభయమిచ్చాడు. లెబనాన్ ప్రతిష్టంభనా పరిష్కారం తథ్యం. నేను ఆ ప్రయత్నంలో వున్నాను. మీరు శాంతం గావుండి సంఘర్షణలకు తావిచ్చి నా ఉద్యమానికి అభ్యంతరం కలిగించకండి."

దేశభక్తి నేరమా?

లెబనాన్‌లో ఫ్రెంచి చర్యను సరిసేస్తూ అరేబియా ప్రభువు ఇబన్ సౌద్ చర్చిల్ ప్రధానికి ఒక సందేశం పంపినాడు. అందులో ఆయన ఇలా వ్రాసివున్నాడట: లెబనాన్‌లో ఫ్రెంచివారి ప్రవర్తన ముస్లిములను అరబ్బులందరినీ కలవర పెట్టింది. మీరు తక్షణం కలిగించుకోవలెను, నిర్బంధితుల నేరము దేశభక్తే గదా! వారియందు మరే దోషములేదు గదా! వారిని చెరవిడిపించి శాంతినెలకొనేటట్లు చేయవలసిన బాధ్యత మీది?

'దీనివెనుక ఫ్రెంచి నియంతృత్వం'

ఆస్ట్రియాలో, జెకోస్లోవేకియాలో శత్రువు పాలించిన రీతిగా లెబనాన్‌లో ఫ్రెంచివారు నియంతృత్వ ధోరణిని అవలంబించారని న్యూస్ క్రానికల్ వ్యాఖ్యానించింది. అంతర్జాతీయంగా అందువల్ల రాగల ఫలితాలను బొత్తిగా గమనించక ఫ్రెంచివారు అధికారం చలాయించినేకారని ఆపత్రిక దోషారోపణ.

పాలస్తీనాలో బ్రిటనుకు మున్ముందు యూదుల సమస్యవున్నదనీ, అరబ్బులు యూదులు విరివిగా ఆయుధసేకరణ చేసుకుంటున్నారనీ అందంచేత వచ్చేసంవత్సరం బ్రిటనుకు చిక్కులు రాగలవనీ ముందుగనే ఆ పత్రిక బ్రిటనుప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.

కేసీ, కాట్రూ సంభాషించారు

సమస్యాప్రాచ్య బ్రిటిషుమంత్రి ఆర్. జి. కేసీ, ఫ్రెంచిరిపబ్లికనసంఘ ప్రతినిధి జనరల్ కాట్రూ కలుసుకుని లెబనాన్ పరిస్థితిని చర్చించారు.

ఫ్రెంచివారికి సిరియాలో యంత్రదళములున్నవని ఇప్పుడే తెలియవచ్చిందని అంటూ, లెబనాన్ పరిస్థితిపై 'డెయిలీ మెయిల్' వ్యాఖ్యానించింది.

అయితే వాటిప్రయోగం లెబనాన్‌వాసులపైనా చేయవలసినదా? జగ్గరులపైన వాటిని దూకిస్తే అందంచందం.

లెబనాన్ గొడవలో సహన్‌పాషా కలిగించుకోడం భావ్యంకాదని ఫ్రెంచివారు ఈజిప్టులోని తమ ప్రతినిధిద్వారా ఈజిప్టు ప్రభానికి తెలియచేశారట.

కోరోస్టను రష్యనుల స్వాధీనం కానున్నది

మద్యనిషేధం రద్దు

మదరాసు ప్రభుత్వంవారి కొత్త చట్టం

మదరాసు, నవంబరు 16:—

మదరాసు ప్రభుత్వంవారు, మద్యనిషేధశాసనమును రద్దుచేయుచు నేటిగజెటునందు ప్రత్యేకముగ నొకశాసనమును ప్రకటించుచున్నారు.

ఆ శాసనమును పురస్కరించుకొని, 1944 సంll జనవరి 1 వ తేదీనుండియు, ప్రస్తుతము మద్యనిషేధము అమలులోనున్న వాల్టుజిల్లాలయందును కల్లు సారా దుకాణములు తెరువబడును.

పెట్టనుంకములు హెచ్చింపబడును.

కాని సారాయముల అమ్మకపు యిజుమెంట్లపై నిషేధముమాత్రము యథాపూర్వముగనే సాగింపబడును.

రైతుల వద్దనే బియ్యం కొనుట

ప్రభుత్వంవారిచ్చిన సౌకర్యం దుర్వినియోగం చేయరాదు

మద్రాసు, నవంబరు 16:—

ప్రభుత్వంవారు నియమించిన గ్రేయిను పర్చేజింగు ఆఫీసరులు రయితులవద్ద ధాన్యం మాత్రమేకాక బియ్యంకూడా కొనవచ్చునని యిటీవల ప్రభుత్వంవారు కృష్ణాజిల్లా రయితుల విన్నపమునకు బదులుగా తెలిపినట్లు 12 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించబడెను. కాని కొందరు రయితులట్లు బియ్యం అమ్మజాపగా స్థానికాధికారులు అంగీకరించుట లేదని తెలియవచ్చెను. ఈ విషయమున యిచట అధికారవర్గములందు విచారింపగ సదరు సౌకర్యము ఉత్తరువు ప్రకటింపబడిన తేదీనుండి అమలు జరుగుననియు, ఆ ఉత్తరువు స్థానికాధికారుల కింకను అందకుండినందున అట్లు జరిగియుండును, కాని యీసరికి అందియుండునని యూ తెలియుచున్నది.

ఈ సౌకర్యము కృష్ణాజిల్లాకే గాక రాష్ట్రంలో అన్ని జిల్లాలకు వర్తించును. కాని, నిర్ణీతకాలమునందు సప్లయిచేయకున్నచో, గ్రే. ప. ఆఫీసరులు సరకు నిరాకరించి, ధాన్యం రూపంలోనే కోరుటకు అధికారముండును. రయితులిచ్చు బియ్యం సరకు బాగుండకున్నచో దంపించవలసిన మిల్లులను గూడ గ్రే. ప. ఆఫీసర్లు సూచించుటకు అధికారముండుననియు, ఏ జిల్లాయందయిన రయితులు బియ్యం సప్లయి చేయుటయందు, పైన దెలిపిన నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించినచో యీ సౌకర్యం తొలగింపబడునని యు, తెలియుచున్నది.

కాగనోవిచీ రష్యను వశమైనది

మాస్కో, నవంబరు 15:—

రష్యా దక్షిణభాగంలోనున్న జిటోమీరుకు ఉత్తరంగా 45 మైళ్లదూరంలో ఉన్న కోరోస్టెను అనే పెద్దరైల్వేజంక్షనగు కోరోస్టెనుమీదకు రష్యనుసేన దండెత్తుచున్నది. యుద్ధం ప్రారంభంకాక పూర్వం పోలెండుకు ఏర్పడియుండిన సరిహద్దులకు కోరోస్టెను నగరం 50 మైళ్లదూరంలో ఉంది.

కోరోస్టెనును వశపరచుకొనుటకై వచ్చుచున్న రష్యనుసేనలు త్రోవలో ఉన్న కాగనోవిచీ అనేపట్టణాన్ని ఆక్రమించినయి. ఇది కోరోస్టెనుకు యీశాన్యంగా 25 మైళ్లలోఉంది. దీనితర్వాత ఓఫ్రూచ్ అనే పట్టణమును రష్యనులు ఆక్రమించాలి. దీనికి 15 మైళ్లలో రష్యనుసేనలిప్పుడు ఉన్నాయి. రష్యాఉత్తరమున ఉన్న లేనినుగ్రాడునుంచి రష్యా దక్షిణములో ఉన్న ఒడెస్సావరకు పోయే పెద్దరైలుమార్గంమీద ఓఫ్రూచ్ స్టేషను ఉంది. కోరోస్టెనుమీదకు దక్షిణంనుంచి జిటోమీరునుంచివచ్చే రష్యనుసేనలు మాత్రమే గాక మరికొన్ని రష్యనుసేనలు కోరోస్టెనుమీదకు తూర్పునుంచిన్నీ యీశాన్య దిశనుంచిన్నీ వస్తున్నాయి.

జిటోమీరునుంచి వచ్చే రష్యనుసేనలు రష్యానుంచి పోలెండుకు పోయే రైలు మార్గంమీద నున్న బెర్డిచెవ్ అనే రైల్వే జంక్షనుపైనుంచి దానిని చుట్టుతిరిగి వస్తున్నాయి.

కీవురంగం

కీవుకు వైరృతిగా ఉన్న ఫాస్టావ్‌వద్ద, రష్యనుసేన కొత్తగా విజృంభిస్తోంది. జర్మనులు ఎంత పోరాడినా కొండతో డీకొన్నట్లుగానే ఉంది. నాలుగు రోజులనుంచీ అక్కడ పోరాటం జరుగుతోంది.

రష్యా ఉత్తరరంగంలో గోమెల్-రైకిట్సా రైలుమార్గాన్ని రష్యనులు సమీపిస్తున్నారు. రైకిట్సాకు 7 మైళ్లదూరంలో ఉన్నారు. రైకిట్సాకు 6 మైళ్లు పడమరగా డెమికీ రైలుస్టేషను ఉంది.

నీపరునదీ వలయంవద్ద పెద్ద పోరాటం ఏమీ లేదుగాని, రష్యనువిమానాలుజర్మను సైనిక మకాములమీద బాంబులు వేసి చాలా వరకు వారికచట స్థానబలము లేకుండా చేస్తున్నాయి.

కర్చీ ద్వీపకల్పంలో యీశాన్యప్రాంతంలో పోరాటం జరుగుతోంది. నిన్న అక్కడ 3 వేలమంది జర్మనులు హతులైనారు. క్రిమియాకు వాయవ్యమార్గంగావున్న పెరికోపు భూసంధివద్ద జర్మను సైనికరక్షణ స్థానములపై రష్యను విమానాలు బాంబులు వేసి వారికి అక్కడ స్థావరం లేకుండా చేస్తున్నాయి.

ప్రత్యేకంగా ఇండియాకై తయారుచేయబడినది!

వెస్టెండు వాచీలను సాధించిన ఖచ్చితకొలదర్శక ప్రమాణమునకు మేము కర్వింపవలెను. వెస్టెండు వాచీలను డబ్బుకు తగిన విలువగా చేసిన పనివానియొక్క పనితనము, పరికరాలయొక్క ప్రశస్తత, ఈ రెంటియొక్క సమ్మేళనమే, దానికి ఋజువు. అన్నివిధముల శీతోష్ణస్థితులలోకూడ దాని అద్వితీయమైన మనుగడకూడా ఒక నిదర్శనం. ఏలనన, ప్రతి వెస్టెండువాచ్ ఇండియాకొరకు ప్రత్యేకంగా డిజైనుచేసి తయారుచేయబడినది.

న్యూకాలిబర్ "ఇ" ఎస్కాల్ సైనివాచ్—15 జాయిలు
నికెల్ సిల్వర్ కేసు ... రూ 62
చేతంటు ఎవ్వర్‌బ్రైట్ స్టీల్ ... రూ 71
18-కార్యా. హాలిడ్‌గోల్డు ... రూ 197
రేడియం అంకెలు, ముట్లుగలది ఏమో స్థకానా రు3లు అదనం



సెట్-లూప్ రెక్టాంగ్యులర్
సిల్కు వ్వాలిటీ గడియారం—16 జాయిలు
18-కార్యా. హాలిడ్‌గోల్డు—రూ 304

రవాణాలు సరిగా లేకపోవడం వల్ల కలకలించిన ఆస్థితులను సరఫరాచేయుటకు సాధ్యం కాదు, కాని సరకున్నంతవరకు ఆర్డర్లను నిర్వహించుటకు మా శాయశక్తుల ప్రయత్నింతుము.

వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి & కల్కత్తా.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA



మద్రాసు ఆఫీసు : 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

చందారేట్లు తగ్గింపు

15-11-43 నుండి ఆంధ్రదిన పత్రిక వెల, చందారేట్లు ఈ దిగువ తెల్పిన ప్రకారము మార్చినాము. ఇదివరలో చెల్లించిన చందాలు పై తేదీనుండి క్రొత్తరేట్ల ప్రకారము సరిపుచ్చబడును.

ఆంధ్ర దినపత్రిక:—విడిపత్రిక అణన్నర
ఆంధ్ర వారపత్రిక: విడిపత్రిక మూడణాలు

	వారపత్రిక సహా చందా	వారపత్రిక మినహా చందా
నెలకు	రు 3-4-0	రు 2-8-0
3 నెలలకు	రు 9-6-0	రు 7-6-0
6 నెలలకు	రు 18-8-0	రు 14-8-0
1 సం॥నకు	రు 36-0-0	రు 28-0-0
వారపత్రిక సంవత్సరం చందా		రు 9-12-0
డిటో అర్ధసం॥ర చందా		రు 5-0-0

మేనేజరు.

టెండరు నోటీసులు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా 1944-45 సం॥ ఈ జిల్లాలోని బ్రంకు, మార్కెటింగు, రెండవక్లాసు రోడ్లపైని సంరక్షణా పనులకు సీల్డు టెండర్లు యీ దిగువ సంతకం చేసినవారు వారి ఆఫీసులో తే 6-12-43 తేదీ మధ్యాహ్నం రెండుగంటల వరకు పుచ్చుకొందురు. ఇతర వివరములు ఈ జిల్లాలోని యంజినీయరింగు ఆఫీసులో పనిచేయు కార్యాలయము తెలుసుకొనవచ్చును.

ఏలూరు 14-11-43 } జిల్లాబోర్డు యింజనీయరు, పశ్చిమ గోదావరిజిల్లా

ఈ దిగువ వ్రాసిన పనులకు

ది 29-11-43 తేదీ సాయంత్రం రెండు గంటల వరకు యీ దిగువ సంతకము చేసిన వారు వారి ఆఫీసులో సీల్డు టెండర్లు పుచ్చుకొనెదరు. ఈ పనులకు కావలసిన సిమెంటు స్టీలు, బిటమన్ డిపార్టుమెంటువారు సప్లయి చేయుదురు.

టెండరు రికార్డు అనగా టెండరుఫారం, షెడ్యూలు, ప్లానులు వగైరా సెట్టు 1 కి రూ 10/-లు చొ॥ యివ్వబడును. ఇతర వివరములు యీ ఆఫీసునకు వ్రాసి తెలుసుకొనవలెను.

(1) జి. యం. టి. రోడు 310/1 & 2 మైలులో ఒకొక్క కానా 15 అడుగుల పొడవుగల 27 కాలాలుగల ఆర్. సి. స్లేబుబ్రిడ్జి కట్టుట.

(2) జి. యం. టి. 316/8 మైలులో ఒకొక్క కానా 15 అడుగుల పొడవుగల 9 కాలాలుగల ఆర్. సి. స్లేబుబ్రిడ్జి కట్టుట.

ఏలూరు 14-11-1948 } జి॥ బో॥ ఇంజనీయరు, పశ్చిమ గోదావరిజిల్లా.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఈకింపెనీ సిస్టంయొక్క ఈ శాన్యపు లైనుమీది మద్రాసు-బిట్రగుంట సెక్షనులో నిర్మింపబడిన యీ దిగువ బ్రిడ్జీలను తిరిగికట్టుటకు చీఫ్ యింజనీరుగారు, సీలు చేయబడిన టెండర్లను కోరుచున్నారు.

(ఎ) 85/5-9 మైలువద్ద నెం. 278 వ బ్రిడ్జి.
(బి) 85/15-18 మైలువద్ద నెం. 275 వ బ్రిడ్జి.

(2) దీనిలో నూతిపునాదిదింపుట, వెల్ స్టీనింగుకు సిమెంటు కాంక్రీటు వేయుట, నదిఅడుగు మట్టానికి క్రిందపైనకూడ సిమెంటుతో మాస్ కాంక్రీటు వేయుట వగైరా పనులు చేరియుండును. టెండరు వంతెనలబద్దను పని ఒకేపర్యాయము చేయవలెను. కాంట్రాక్టు అనుమతించినతర్వాత ఒకమాసము నకు వెళ్ళి ప్రారంభించవలెను.

(3) సామాన్యులతో పనుల పూర్తి వివరములు గల టెండరుఫారము, టెండరు పంపువారికి ఇన్‌స్ట్రక్షన్లు, కంట్రాక్టు పరతులకు, ఒకొక్కదానికి రూ. 10/-లు చొ॥ చెల్లించి మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసులో తీసుకొనవచ్చును. ఈ సొమ్ము తనువాపసు యివ్వబడదు. ప్రతి టెండరుతోను రూ 500/-లు డిపాజిట్టు పంపవలెను. టెండరు చేయుగోరువారు ఆమోదింపబడిన క్వారీలను గురించిన భోగట్టాలు, అవసరమైన ప్లానులను బెజవాడ ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే జిల్లా ఇంజనీరుగారి ఆఫీసునందు చూచి తెల్సుకొనవచ్చును.

(4) టెండర్లపైన "ఈశాన్యలైను—నెం. 278, 275 ర్ల వంతెనలను పునర్నిర్మించుట" అని వ్రాసి ది 22-12-1943 నతేదీన మధ్యాహ్నం గం. 12 లోపుగామద్రాసు చీఫ్ ఇంజనీరుగారికి చేరులాగున బాఖలు చేసుకొనవలెను.

పాలసుగంధితైలం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, శిశ్నవ్రణాలు మొదలగు వాటిని ఖండించుటలో సజ్రాయుగం.
20 తు॥ డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ కార్తీక బు॥ పంచమి 1943 నం॥ నవంబరు 17 బుధవారం

బు॥ పం ఉ 10-7 పున మ 3-35 వర్జ్యం రా 12-24 ల 2-10 కు.

బు॥ షష్ఠి నవంబరు 18 గురువారం

గు॥ సు ఉ 11-59 పుష్య సా 5-58 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక బు॥ చవితి మంగళవారము

ఇంకా క్షామమరణములు

రాజప్రతినిధి బెంగాలునందలి క్షామ పరిస్థితులను స్వయముగ నన్వేషించి, క్షామనివారణార్థము సైనికశాఖ సహాయము నర్థించి మూడువారములైనది. అపారమగు సాధనసంపత్తియు అంగనిర్మాణమును, అనుభవసంపదయు గల సైనికశాఖవారీ కార్యమునకు బూనుకొనెదరనగనే, బెంగాలు క్షామ బాధితుల కష్టములు కొలదికాలములోనే గట్టెక్కునని ప్రజలాశించిరి. అయినను బెంగాలునం దింకను క్షుద్బాధచే మరణించుచున్న వారి సంఖ్యయం దెక్కువ తగ్గుదల గన్పింపక పోవుట శోచనీయము ఒక కలకత్తానగరమునందును నగర పరిసరములయందును వైద్యశాలలలో గతవారము 457 మంది మరణించిరి. ఇతర పట్టణములయందును, గ్రామసీమలయందును మరణించిన వారిసంఖ్య లింకను దెలియవు. కాని, భారతప్రభుత్వ ప్రధాన సేనాని, స్టేటు కౌన్సిలునందీ విషయమై ప్రసంగించుచు పట్టణములయందుకంటె పల్లెలయందీ క్షామ పరిస్థితులు తీవ్రతరముగనున్న వని వెల్లడించెను. అందుచే, గ్రామసీమలలో క్షుద్బాధచే మరణించుచున్న వారిసంఖ్య ఇంకను విపరీతముగ నుండునని తలంపవలసియున్నది.

భారతప్రభుత్వసభ్యుడగు సర్ జోగీంద్ర సింగ్‌గారు భారతశాసనసభలో విమర్శలకు సమాధానమొసగుచు "బెంగాలుపై క్షామ మేఘములు తొలగిపోవుచున్న వనినుడివెను. పైలెక్కల గాంచినయెడల నట్టి ఆత్మసంతృప్తి కెక్కువ అవకాశము కనుపింపదు. శ్రీ సింగుగారు దెలిపినట్లు నిజముగ "కలకత్తానగరమునకును, మారుమూలలయందలి పల్లెలకును గూడ ఆహారధాన్యములు నిరంతరాయముగ వచ్చిచేరుచు"నే యుండ వచ్చును. కాని ప్రజావశ్యకతల కవి ఇంకను ఏ మాత్రము చాలుటలేని పైమరణములవలన వెల్లడియగుచున్నది. ఈ మరణములు పూర్తిగ తొలగిపోవువరకు అధికారులు తమ ప్రయత్నముల గురించి ఏ మాత్రము సంతృప్తి చెందుటకు వీలులేదు. అట్టి ప్రయత్నము నందొక్కొక దినమాలస్యమగుచున్న కొలదియు, వందలకొలది ప్రజలు ప్రాణములగోల్పోవుచున్నారు. దారుణమగు నీ పరిస్థితుల కంతకును కేంద్రప్రభుత్వము బాధ్యత వహింపవలసియుండును. ప్రారంభమున నెంతయో ఆతురతను గన్పరచిన వేవెల్ ప్రభువు, ప్రభుత్వ కార్యాలయములలోని "రెడ్ టేప్" పద్ధతులకు స్వస్తిచెప్పి, కొలదిరోజులలోనే క్షామ మరణములు పూర్తిగ అదృశ్యమగునట్లొనర్చెదరని నమ్మెదము.

ఆహారకరువు

బ్రిటిషు ప్రభుత్వ బాధ్యత

అ. భా. ముస్లింలీగు తీర్మానము

న్యూఢిల్లీ, నవంబరు 15:—

అ. భా. ముస్లింలీగు సమావేశం ఆహార స్థితినిగురించి తీర్మానంచేసిన మీదట ఇవాళ పురోగమం ముగిసింది.

బెంగాల్, అస్సాం, పంజాబు, సింధు, సరిహద్దురాష్ట్రాల ప్రధానులను తదితర కలకులో కలసిందిగ వ్రాసినానని, ఒక్క అస్సాం ప్రధాని తప్ప అంతా వస్తారనీ జిన్నాగారు చెప్పారు. అస్సాం ప్రధాని తన ప్రతినిధిగ అబ్దుల్ మతిన్ చౌధ్రిని పంపించారు. 5 ముస్లింరాష్ట్రాలలోనూ ఒకే విధానం అవలంబించటానికి కృషిచేస్తున్నారు. ఇతర రాష్ట్రాలు, భారతప్రభుత్వం ఆదేవిధానం అవలంబించాలని గూడా కోరుతున్నారు.

లీగువారు ఆమోదించిన తీర్మానం ఇల్లా వుంది. దేశంలోనూ, ముఖ్యంగా బెంగాల్‌లోనూ ఏర్పడిన కరువుస్థితిని లీగువారు చర్చించి, అందుల్ల కలుగుతున్న ఫలితాలను గూర్చి తీవ్రాందోళనను వెలిబుచ్చుచున్నారు. కరువుపరిస్థితిని నివారించుటకు తగిన గట్టి చర్యలను వెంటనే గైకొనవలసినదని భారతప్రభుత్వమును బ్రిటిషుప్రభుత్వమును ఖండితముగ కోరుచున్నారు. అంతేగాక బెంగాల్‌లోగాని దేశములో మరేప్రాంతమునగాని అట్టిస్థితి మరల సంభవించుటండ చూడవలెనని తెలుపుచున్నారు. బెంగాల్‌లో క్షామనివారణకు శాయశక్తులా తోడ్పడుతున్న ప్రస్తుత మంత్రివర్గమునకు ప్రజలు అన్నివిధములా తోడ్పడ గోరుచున్నారు. భారతదేశమందలి ముసల్మానులందరు ధనరూపమునగాని వస్తురూపమునగాని బెంగాల్‌కు సహాయము పంపగోరుచున్నారు.

అబ్దుల్ సలాంగారు పైతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ దేశంలోని దుస్థితికి కేంద్రప్రభుత్వానిదే బాధ్యత అన్నారు.

హసిపినిజామీగా రొక సవరణను ప్రతిపాదిస్తూ దేశమంతటాగూడా ధరలకంట్రోలు లేమనింగు అవసర మన్నారు. దేశంలో దీవాంధ్లు కూటికిలేక చస్తూంటే నవాబులు జమీందార్లు భూఖామందులు పెద్ద పెద్ద లాభాలు తీద్దామనుకోవటం శోచనీయమనీ ప్రతివాదికి అన్నం దొరికేట్లూ జిన్నాగారొక విధానాన్ని తయారుచేయవలెననీ కోరారు. గులాం హుస్సేన్ హిదయతుల్లా (సింధు ప్రధాని) సవరణను బలపరచారు.

పంజాబు పార్లమెంటరీ సెక్రటరి రాజా గజన్‌ఖర్ అలీఖాన్ సవరణను ఎదిరిస్తూ పంజాబుముస్లింలీగు ధరలకంట్రోలుకు లేమనింగుకు ప్రతికూలంగా తీర్మానించినదన్నారు. అది వర్కింగుకమిటీగాని సామాన్యసభ్యసమావేశం కాదని నిజామాగా రన్నారు. ఆ తీర్మానం తమకు తెలియదనీ, దాన్ని తమకు వ్రాసియుండవలసినదనీ జిన్నాగారన్నారు. భారతప్రభుత్వంలో చేతగానివారంతా పుస్తకంతవరకు ఈ దుస్థితి పోదనీ, జాతీయ ప్రభుత్వం ఏర్పరచేబాధ్యత జిన్నాగారికి ప్రభుత్వం వప్పచెప్పాలను ఆలీఖాన్‌గారన్నారు.

సవరణ వీగిపోయింది

తొలుత సర్ నాజీముద్దీన్‌గారు బెంగాల్‌లోని ఆహారస్థితిని గూర్చి తమ ప్రభుత్వంవారు గావించిన ఘన కార్యాలను వివరించారు. కరువు నివారణకు ఇతర రాష్ట్రాలవారంతో తోడ్పడివారనీ, పాకిస్తాన్ వచ్చినాగూడా అదేవిధంగా వారు తోడ్పడగల వుదారులని తమకు నమ్మిక మున్నదన్నారు.

బరంపురం ఆకలిచావులు

గతవారములో 18

బరంపురం, నవంబరు 12:—

గత 6-11-43 వారాంతమునకు యిచ్చట తిండికి లేక చనిపోయినవారు 18 మంది అని న్యూనిసిపల్ లెక్కల ననుసరించి నమ్మకంగా తెలియుచున్నది. వీరంతా యీ ప్రాంతమువారే.

ఒరిస్సా గవర్నరుగారు బరంపురంలోని క్షామనివారణాలు తెలుసుకోడానికి వచ్చి ఉచిత భోజనశాలల నిర్వహణ, క్షామ బాధితులకు యివ్వబడే సహాయనివారణాలు తెలుసుకున్నారు.

తూ. గోదావరిలోకలెజిజేషన్ స్కీం

మదరాసు, నవంబరు 16:—

శ్రీ వడ్డిపూటి ఆదినారాయణగారు, తూ. గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా రైతులతరఫున నేడు అడ్వైజరు రామమూర్తిగారినిపి. డబ్ల్యు. డి. కార్యదర్శి విజయరాఘవన్ గారిని దర్శించి లోకలైజేషన్ స్కీం ప్రకారం, రెండోపంటకు నీటి సరుపాయములను శాశ్వతంగా రెండోపంట నీరు నిరాకరింపబడి నటువంటి మరి 10 వేలయకరములకు గూడా, ఆహారధాన్యాల ప్రోత్సాహ కార్యక్రమం ప్రకారం నీరిప్పించ వలెనని కోరిరి. అధికార్లు సానుభూతితో ఆలోచింతుమని తెలిపిరి.

శ్రీకాకుళముకు కలెక్టరు రాక

రిలీఫుకమిటీవారి విజ్ఞప్తి

ఉ. వి. జిల్లాలో సహాయ సంఘాల స్థాపన

శ్రీకాకుళం, నవంబరు 14:—

విశాఖపట్నంజిల్లా కలక్టరు బెన్నెట్ గారు మొన్నటిసాయంత్రము శ్రీకాకుళం వచ్చిరి. వీరు తుపాను కలిగిన ప్రాంతములను చూచిరి. కళింగపట్నం, గార, వప్పంగి సింగుపురం మొదలగు గ్రామముల మీదుగా వెళ్లిరి.

కలెక్టరువద్దకు రిలీఫుకమిటివారి రాయబారం

శ్రీకాకుళం సైక్లోన్ రిలీఫ్‌కమిటీ ప్రెసిడెంటు రావుసాహెబ్ కోకా అప్పారావు నాయుడు, ప్రధాన కార్యదర్శి, పసుమర్తి సుబ్బారావుపంతులు, సంయుక్తకార్యదర్శి బలిజేపల్లి నాగేశ్వరశాస్త్రి, వైస్ ప్రెసిడెంటు చల్లా నరసింహంగార్లు నలుగురు జిల్లాకలెక్టరుగారి వద్దకు శ్రీకాకుళండివిజన్ సైక్లోన్ రిలీఫ్‌కమిటీ తరఫున 18 వ తేదీ సాయంత్రం డెప్యుటేషన్‌కు వెళ్లి యీ గాలివాన బాధితులలో దీనవాంధ్రుగా యున్నవారికి అధమము రు 15/-లు చొప్పున యిప్పించమనియు, యిండ్లుపోయిన దీనవాంధ్రను బాధితులకు యిండ్లు కట్టుకొనుటకు కలప వగైరాలను ఉచితముగా గాని చౌకగాగాని డిపోలద్వారా యిప్పించమని కోరిరి. రూరల్ ఏరియాలలో బియ్యం, రేషన్ పద్ధతిలో ముఖ్యమైన కేంద్రములలో డిపోలను పెట్టించమనియు, రాగి, బియ్యం ధరలు తగ్గించవలెననియు బాధితులకు ఉపాధి కలిగించుటకు తుపాను నివారణ పనులను ఏర్పాటుచేయుమనియు, శ్రీకాకుళం మునిసిపల్ కౌన్సిలువారికి విరివిగా నిధులు లిప్పించమనియు తుపానులేని యితర ప్రాంతాలనుండి బియ్యం మొదలగు ఆహార పదార్థాలను యీ ప్రాంతమునకు విరివిగా తెప్పించమనియు, జిల్లాలోని అధికారులను నిరాశములు వసూలుచేయుటకును యితర సహాయములకును తోడ్పడవలెనని కోరిరి.

జిల్లాకలెక్టరుగారు అన్ని విషయములను సావధానముగా వినిరి. పిమ్మట వారు గాలివాన బాధితులకు సాధ్యమైనంత సహాయం చేయబడుననియు, శ్రీకాకుళం మ్యునిసిపాలిటీకి కూడ ప్రత్యేకముగా ఉదారమైన నిధి మొసంగబడుననియు జెప్పిరి.

ఉత్తర విశాఖజిల్లాలో రిలీఫ్‌కమిటీ ఏర్పాటులు

శ్రీకాకుళం డివిజనల్ సైక్లోన్ రిలీఫ్ కమిటీ జాయింటు సెక్రటరీ శ్రీ బలిజేపల్లి నాగేశ్వరశాస్త్రిగారు వైస్ ప్రెసిడెంటు శ్రీ చట్టి పూర్ణయ్యపంతులుగారు మొన్న 11, 12 తేదీలలో నర్సన్నపేట, శ్రీ కూర్మం, ఒప్పంగి, పెద్దశ్లవలస, పోలాకి, దేవాది, అంపోలు, శాంపోలెం మొదలగు గ్రామముల సంచారము చేసి ఆయా గ్రామములలో రిలీఫ్ కమిటీలను ఏర్పాటుచేసిరి.

శ్రీ కూర్మంప్రాంత గ్రామాల రిలీఫు కమిటీకి అధ్యక్షులుగ రంగరాజు, నర్సన్నపంతులు, ఉపాధ్యక్షులుగ, కోరాడ పెంటన్న శెట్టి కార్యదర్శిగ జయంతి రామమూర్తి పంతులు, కోశాధికారిగ కోరాడ కన్నయ్య శెట్టిగార్లు యెన్నుకోబడిరి. వప్పంగిలో ఆ చుట్టుపట్లనున్న గ్రామాలకు ఒక రిలీఫు కమిటీ యేర్పాటుచేసిరి. అందు శ్రీ మొలుగు రామమూర్తినాయుడు అధ్యక్షులుగను, రుప్ప దామన్న కార్యదర్శిగను, మంత్రి పోలాకి అప్పలనాయుడు, కోశాధికారిగను ఎన్నుకోబడిరి.

నర్సన్నపేట పంచాయతీకి చేరిన అన్ని పేటలు, సత్యవరం మొదలగు చుట్టుపట్ల గ్రామముల రిలీఫ్ కమిటీకి అధ్యక్షులుగ శ్రీ యం. కోనేటిరావుపంతులు బి. ఎ. డిప్యుటీ తహశీల్దారు నర్సన్నపేట, ఉపాధ్యక్షులుగ పొట్నూరు స్వామిబాబు, కార్యదర్శి యస్. నాగేశలింగంనాయుడు (సబ్‌రిజిస్ట్రారు) కోశాధికారి జె. వీరభద్రస్వామిగార్లు యెన్నుకోబడిరి.

పోలాకిగ్రూపు గ్రామములకు ఒక గ్రూప్ కమిటీ యేర్పాటు చేయబడెను. అధ్యక్షులుగ కరిమి నారాయణప్పల నాయుడు, ఉపాధ్యక్షులుగ పోలాకి చిన్న అప్పలనాయుడు, కార్యదర్శి ఆర్య సోమయాజుల వెంకటేశం, కోశాధికారిగ పోలాకిప్రద్యుమ్నపట్నాయక్‌గార్లు ఎన్నుకోబడిరి.

సింగుపురం పంచాయతీబోర్డు క్రింద నున్న సింగుపురం వగైరా గ్రామముల రిలీఫు కమిటీకి శ్రీ విజయగన్నాధరావు అధ్యక్షులుగను ఉపాధ్యక్షులుగ గొండు నారన్నాయనుగారును, కార్యదర్శిగ పి. వెంకటేశ్వరరావునాయుడు, కోశాధికారిగ పి. కృష్ణమ్మరాజుగార్లును యెన్నుకోబడిరి.

చెన్నరాష్ట్రమున డిటెన్యూలు

మదరాసు, నవంబరు 16:—

చెన్నరాష్ట్ర ప్రభుత్వమువారి యుత్తరవుల ప్రకారం మింకను డిటెన్షనునందున్నవారి సంఖ్య 640. వీరిలో 38 మంది మధ్యరాష్ట్రమునందలి కారాగారములం దుంచబడిరి.

ఇండో సిలోను రైలు ప్రమాదం

విచారణ జరుగునని ఏజెంటు ప్రకటన

మదరాసు, నవంబరు 15:—

ఎస్. ఐ. ఆర్. లో జరిగిన రైలుబండి ప్రమాదమునుగురించి ఎస్. ఐ. ఆర్ ఏజెంటు యీలాగు ప్రకటన చేశారు. ఈ ప్రమాదకారణమును గురించి ప్రభుత్వంవారి రైల్వేలయినస్పెక్టరు విచారణచేస్తాడు. ఎవరో పట్టాలను తీసివేయడంవల్లనే యీ ప్రమాదం జరిగిందనడానికి యెట్టికారణమున్ను లేదు. ఈప్రమాదం జరిగినప్పుడు డాక్టరులు మొదలైన వైద్యశాఖవారున్ను దేశరక్షణదళాలవారున్ను పౌరులున్ను చాలా సహాయం చేశారు. వీరికందరికి నా కృతజ్ఞత.

ఈ ప్రమాదం జరిగిన స్థలంలో 37 మంది చనిపోయారు. దరిమిలాను యిద్దరు చనిపోయారు. 11 మందికి ప్రమాదకరములైన గాయాలు తగిలాయి. 77 మందికి కొద్దిగాయాలు తగిలాయి.

పైనికాధికారులు చేసినపనివలన గాయాలు తగిలిన వారిలో చాలా మందికి ప్రాణాపాయం తప్పింది. 200 మైళ్లదూరంలోవున్న ఒక ఆసుపత్రికి ఒక విమానంలో వెంటనే వీరు గాయాలు తగిలినవారిని తీసుకొనివెళ్లారు. ఈ విమానంలో యిద్దరు డాక్టరులను యిద్దరు సర్జనులను నర్సింగు వర్గమువారిని కడలూరు, ఎస్. ఐ. రైల్వే ఆస్పత్రిలో చనిపోయిరని, అధికారులకు తెలియవచ్చెను. చనిపోయిన వారిలో 4 శవములకు పేర్లు తెలియలేదు.

ఊజిప్టురాజుకు మోటారు ప్రమాదం

కైరో, నవంబరు 15:—

ఈజిప్టుగాజైన ధరూకుగారు గతసోమవారం కైరోకు కలీకు కాల్పుప్రాంతంలో మోటారుమీద పోతూఉంటే ప్రమాదంసంభవించి జెబ్బలు తగిలినాయి. సమీపంలో ఒక బ్రిటిషుసైనిక వైద్యాలయంలో చికిత్స పొందుతున్నారు. వారికి కొలదిగాయములైనవి.

నోటీసులు

అనంతపురం జిల్లా ము॥ కోర్టులో
O. S. 114/42 E. P. 305/43
వాది:—కూర్పుడి చిన్నస్వామిరంగప్ప.
ప్రతివాది:—పోలేటి చిన్నపండిరెడ్డి.

పైదావాలోని డిక్రీహోల్డరు కె. సి రంగప్ప వ్రాహ ఆయకట్టుపొలముల యొక్క విక్రయమునకుగాను తనవి చేసుకొన్నాడు గనుక, విక్రయపత్రకటనయొక్క పరతులను నిర్ణయించుటకుగాను 1943 సం॥ నవంబరు నెల 26 వ తేదీ నిర్ణయింపబడినదని యిందువల్ల ప్రతివాదికి తెలుపడమైనది.

అనంతపురం 18-11-43 } కట్టా క్రిష్ణయ్య, వాది వకీలు.

కర్నూలు సబ్ జడ్జికోర్టులో
O. S. 15/1943.
వాది:—పయ్యాదు యాకూబు హుసేను.
vs.
ప్రతివాదులు:—పయ్యాదు అబ్దుల్ రహీం వగయిరాలు.

యీ దావాను వాది ప్రతివాదుల పయిన తన భాగము ఆస్తిని పంచి యిచ్చుటకుగాను తేబడినది. యీ దావాలోని 1, 2, 3, 4 ప్రతివాదులు తాము దాఖలు చేయుచున్న రిటను స్టేటుమెంటులో రక అబ్దుల్ జబ్బారు అను యిసమునకు దావా. సి-షెడ్యూలు దాఖలా 3-వ అయిటమునందు రు 0-0-8 $\frac{16}{26}$ భాగము వున్నట్లు యీ కోర్టుభయిల్ As. 86, 87/1942 క్రిందలో తీర్మానము అయినట్లు వ్రాయించినాడు. అందుచేత సదరు అబ్దుల్ జబ్బారు యీ దావాలో ముఖ్యమైన పార్టీగా వుండుట చేత అతనిని యీదావాలో సప్లిమెంటల్ ప్రతివాదిగా చేర్చుటకుగాను యీ కోర్టులో 390/43 రుగల అర్జీని 14-9-43 న దాఖలు చేశ కోర్టువారి వుత్తర్వు ప్రకారము నోటీసులు పంపగా తీసుకోకుండా తప్పించుకుంటూ వుంటూన్నాడు. కోర్టువారు ఆ కారణము చేత ఆంధ్రపత్రికలో ప్రచురించుతూ కోర్టుగోడకు సమన్లు అతికించుటకు వుత్తర్వు చేస్తూ వాయిదా 2-12-43 నాటికి వేశారు. కాబట్టి ఆక్షేపణదారులు వాయిదా రోజున కానంతట యీ దావా అర్జీని పరిశీలించుటకు తీర్మానము చేయుదున్నారు.

కర్నూలు 11-11-43 } కె. అచ్చయ్య శెట్టి, వాదివక్కీలు, కర్నూలు.

వైద్యాలకు, దగ్గులకు

బలహీన పరచు వ్యాధులకు



వైద్యాలను, దగ్గులను పోగొట్టుకునేందుకు, ప్రతిరోజు వాటర్ బరీస్ కాంపౌండును నీటిలో కలిపి, జబ్బును తట్టుకొనగల శక్తిని సంపాదించుకొనుటకు ఒక్కటే మార్గం.

వాటర్‌బరీస్ కాంపౌండు, ఒక అమూల్యమైన బలకర్షక ఔషధము. తూకం తగ్గిపోయిన రోగులకు చికిత్స చేసేటప్పుడు యిది విరివిగాను జయప్రదంగాను వాడబడుచున్నది. రుచిగానుండి, ఆకలిని వృద్ధిచేస్తుంది. క్రొత్తబలం యిస్తుంది. నిర్గ్రహశక్తిని వృద్ధిచేసి జీర్ణశక్తిని ఎక్కువ చేస్తుంది. నేడే ఒక సీసా కొనుక్కోండి. రెండు పైజులుగా దొరుకుతుంది.

8 ఔన్సులు, 16 ఔన్సుల సీసాలు.

దేహదార్ఢ్యము కాపాడుటకు

వాటర్‌బరీస్ కాంపౌండు

ఎరుపుది దగ్గులకు, వైద్యాలకు.

సౌత్ ఇండియా

కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : మద్రాసు.

ఆఫరులు

పాలసీదారులకు శాంతి, వారి ఆదాయానికి పూచీ.

ప్రతినిధులకు అభ్యుదయకరమైన స్వతంత్ర జీవనమునకు మంచి అవకాశం.

అందరి అవసరాలకు, వీలులకు సరిపోవు పాలసీలు కలవు.

వివరములకు వ్రాసి తెలిసికొనగోరెదను.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుబీచిరోడ్ - మద్రాసు.
లోకల్ ఆఫీసులు:
ఎస్ప్లనేడ్, మౌంటురోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురసవాకం.
మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతి పొందిన మూలధనము	రు.	ఒకకోటి
ఇస్యూచేయబడి చందావేయబడిన మూలధనం	రు.	60,00,000
చెల్లించిన మూలధనము (1-11-43)	రు.	28,80,000
రిజర్వు ఫండు	రు.	29,00,000

మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దిన వారీ నిలవమీద వడ్డీ సాలుకు 2½% చొ॥న యివ్వబడును.

ఎన్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras